SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 131 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 12 మార్చి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



## అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా

# రవాణా వ్యవస్థ

## ట్రాఫిక్ ఫ్రీ హైదరాబాద్‌గా మార్పు

- తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి
- 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా ఆదేశాలు
- హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
- రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి
- రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు
- నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**సమయం న్యూస్, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రాబోయే రెండు దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి సీఎం రవాణా, ఆరోగ్య రంగాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలోని రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు.

మిగతా 3 లో



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్

### రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం

### సీఎం రేవంత్ తదితరుల హాజరు

తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు.

వివరాలు 3లో..

## దానం, కడియంకు

# బిగ్ రిలీఫ్

### అనర్హత పిటిషన్లు కొట్టివేసిన స్పీకర్



- వారంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే
- పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- సుప్రీంకోర్టు విచారణకు ఒకరోజు ముందే స్పీకర్ గడ్డం ప్రసాద్ తుది తీర్పు

3

## కేసీఆర్ క్షమాపణ చెబితే

# రాజీనామా

### కడియం శ్రీహరి సవాల్

3

## ప్రజాస్వామ్యంపై

# బహిరంగ దాడి

### కడియం, దానంకు క్లీన్‌చిట్‌పై కేటీఆర్

ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు.

3

# స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్
- పార్లమెంటరీ రాజకీయాల్లో ఇదో దురదృష్టకర ఘటన అని వ్యాఖ్యలు



లోక్‌సభలో స్పీకర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయింది. అయితే ఈ ఓటింగ్‌కు ముందు అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రాహుల్ గాంధీ మోదీని కౌగిలించుకుని, తరువాత కన్ను గీటడం లాంటి చర్యలను గుర్తుచేశారు. దీనితో విపక్షాలు అమిత్ షాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

4



## అమెరికా ఆర్థిక సంస్థలపై

# దాడులు చేస్తాం

- ఇరాన్ సంచలన హెచ్చరిక
- టెక్ దిగ్గజాలపై దాడులకు సిద్ధమంటూ ప్రకటన
- గూగుల్, మైక్రోసాఫ్ట్ సంస్థలకు వార్నింగ్
- టెహ్రాన్ బ్యాంకుపై ఇజ్రాయెల్ దాడికి ప్రతికారం
- హోర్ముజ్ జలసంధి మూసివేతతో భారత్‌కు చమురు సెగ

.. వివరాలు 4లో

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- సీఎం చంద్రబాబు

5




# అమరావతిలో అగ్నిప్రమాదం



- ఎల్అండ్‌టీ స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం
- అగ్నిప్రమాదంపై హోం మంత్రి విచారణ

5



## ఆంధ్రాను అప్పుల కూపంలో

# ముంచేసారు

### వైఎస్ జగన్ తీవ్ర ధ్వజం ■ కాగ్ నివేదికతో వాస్తవాలు

5



# దానం, కడియంకు బిగ్ రిలీఫ్

**హైదరాబాద్, మార్చి 11:** తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారానికి సంబంధించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు వెలువరించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్)లపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు తగిన ఆధారాలు లేవని, ఇప్పటికీ వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన ఈ ఇద్దరు నేతలు, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరినట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, తాజాగా జరిగిన విచారణలో తాము కాంగ్రెస్‌లో చేరలేదని, పార్టీ సభ్యత్వం తీసుకోలేదని ఎమ్మెల్యేలు వాంగ్మూలం ఇచ్చారు. టెక్నికల్‌గా వారు పార్టీ మారినట్లు రుజువు కాకపోవడంతో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఎనిమిది మందికి క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్, తాజా నిర్ణయంతో మెంత్తం పదిమంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేసినట్లయింది.

### సుప్రీం విచారణ వేళ కీలక పరిణామం

ఎమ్మెల్యేల అనర్హత అంశంపై గురువారం సుప్రీంకోర్టులో తుది విచారణ జరగనుంది. ఈ కేసు మళ్లీ విచారణకు వచ్చేలోపు స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించాలని గతంలో అత్యున్నత న్యాయస్థానం సూచించిన నేపథ్యంలో, ఒకరోజు ముందే స్పీకర్ తీర్పు వెలువరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రేపు సుప్రీంకోర్టులో ఈ తీర్పుపై ఎటువంటి చర్చ జరుగుతుందనేది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### తీర్పును స్వాగతించిన దానం: 'కేసీఆర్ అంటే గౌరవం ఉంది'

స్పీకర్ నిర్ణయం వెలువడిన అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. "నేను ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు, కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదు. నగరాభివృద్ధి కోసం సీఎంతో కలిసి పనిచేస్తున్నానే తప్ప పార్టీ మారలేదు. కేసీఆర్ అంటే నాకు ఇప్పటికీ గౌరవం ఉంది. ఒకవేళ నన్ను అనర్హుడిగా ప్రకటించి ఉప ఎన్నిక వచ్చినా నేను సిద్ధమే" అని ధీమా వ్యక్తం చేశారు. తనపై ఫిర్యాదు చేయడానికి కౌశిక్ రెడ్డికి ఏ అధికారం ఉందని ఆయన ప్రశ్నించారు.

# కేసీఆర్ క్షమాపణ చెబితే రాజీనామాకు సిద్ధం

### నైతిక విలువలు నా ఒక్కడికేనా? : కడియం

### గతంలో ఫిరాయింపుదారులకు మంత్రి పదవుల సంగతేంటి?

### కేసీఆర్‌తో సిద్ధాంతపరమైన విభేదాలే కారణం

**హైదరాబాద్, మార్చి 11:** అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తిస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించి నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యాశాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

### కడియం, దానంకు క్లీన్‌చిట్‌పై కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 11:** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

"హైదరాబాద్‌ను ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇందుకోసం ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లో కనెక్టివిటీ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి" అని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డును నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దీనివల్ల జిల్లాల్లో ఆర్థికాభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా, రవాణా కష్టాలు తీరుతాయని ఆయన ఆకాంక్షించారు. భూసేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, కార్పొరేట్ స్థాయిలో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. భవనాల నిర్మాణం వేగవంతం చేయడం ద్వారా వైద్య సేవలు మరింత మందికి అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు.



# వెలుగుమట్లలో 'మోడల్ కాలనీ'



- డిసెంబర్ 9న సామూహిక గృహప్రవేశాలు
- పేదల కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 412 మంది బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ
- రూ. 22,500 కోట్లతో లక్ష్యం సాకారం

**ఖమ్మం, మార్చి 11:** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో దశాబ్దాలుగా గూడు కోసం నిరీక్షిస్తున్న పేదల కల సాకారమైంది. వెలుగుమట్లలో దేశమే గర్వపడేలా అన్ని మౌలిక వసతులతో కూడిన 'మోడల్ కాలనీ'ని నిర్మిస్తామని, ఈ ఏడాది డిసెంబర్ 9వ తేదీ నాటికి నిర్మాణాలు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు చేయిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి ఆయన వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వెలుగుమట్ల పేదలను కొందరు మాఫియా శక్తులు మోసం చేసి లక్షలాది రూపాయలు వసూలు చేశాయని మండిపడ్డారు. పేదల నిస్సహాయతను అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేసిన వారు పదేళ్లలో కనీసం విద్యుత్, నీటి సౌకర్యం కూడా ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మానవీయ కోణంలో స్పందించి, అర్హులైన 412 మందిని గుర్తించి ప్రభుత్వమే స్థలంతో పాటు ఇల్లు కట్టిస్తోందని తెలిపారు. ఇకపై ఏ ముఠా కూడా పేదలను బెదిరించలేదని, వారు ఆత్మగౌరవంతో బతకవచ్చని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు గూడు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమని భట్టి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే తొలి ఏడాది 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఏకంగా రూ. 22,500 కోట్లు కేటాయించి చరిత్ర సృష్టించామని వెల్లడించారు. వెలుగుమట్ల మోడల్ కాలనీలో ఇళ్లతో పాటు స్కూళ్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ హాల్స్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్ మరియు ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల కోసం ఉపయోగిస్తామని ప్రకటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వెలుగుమట్ల భూముల విషయంలో పదేళ్లు అధికారంలో ఉన్నవారు ఒక్క పట్టా కూడా ఇవ్వకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే మౌలిక వసతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూదాన్ ట్రస్టు సభ్యులమని చెప్పుకుంటూ పేదలను మోసం చేసిన శక్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ చేయించే సమయంలో కూడా పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడకుండా జాగ్రత్త వహించామని, ఎప్పటికైనా ఈ భూములు పేదలకే చెందాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టాలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళల ఆరోగ్యంపై సర్కార్ భరోసా

- 'ఉమెన్ వెల్‌నెస్'లో నిర్లక్ష్యం వద్దు
- 46 లక్షల మంది డ్వాక్రా మహిళలకు 30 రకాల ఉచిత పరీక్షలు
- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష



**హైదరాబాద్, మార్చి 11:** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న లక్షలాది మంది మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్' ప్రోగ్రామ్ అమలులో ఎలాంటి అలసత్వం వహించవద్దని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయం నుంచి ఆరోగ్యశాఖ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా నాన్-కమ్యూనికబుల్ వ్యాధులను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించడమే ఈ బృహత్తర కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. పరీక్షల కోసం గ్రామాల నుంచి మహిళలను ఆసుపత్రులకు తీసుకురావడానికి మరియు తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేర్చడానికి అవసరమైన వాహనాలను సమకూర్చాలని మంత్రి సెర్ప్ అధికారులకు సూచించారు. ఆసుపత్రుల్లో మహిళలకు తాగునీరు, కుర్చీలు వంటి కనీస సదుపాయాలు కల్పించాలని, రద్దీ పెరగకుండా ఒక పద్ధతి ప్రకారం షెడ్యూల్ పాటించాలని ఆదేశించారు. రక్త నమూనాల సేకరణ నుంచి ల్యాబ్‌లకు చేర్చే వరకు 'కోల్డ్ చైన్' ప్రోటోకాల్స్‌ను పక్కాగా పాటించాలని, డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. స్క్రీనింగ్‌లో ఏదైనా అనారోగ్యం తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చికిత్స ప్రారంభించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 542 మండలాల్లో ఉన్న సుమారు 46 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఈ పథకం కింద 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. రక్తహీనత, మధుమేహం, బీపీ, థైరాయిడ్, కిడ్నీ మరియు కాలేయ పనితీరు వంటి కీలక పరీక్షలు ఇందులో భాగం. ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఐదు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మొదటి దశను ప్రారంభించగా, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలకు ఈ సేవలను విస్తరించనున్నారు. పరీక్షలు చేయించుకున్న ప్రతి మహిళకు క్యూఆర్ (ఉ=) కోడ్ ఆధారిత డిజిటల్ హెల్త్ రికార్డులను సృష్టించి, ఈ-హెచ్ఎంఐఎస్ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానిస్తారు. లబ్ధిదారుల ఆరోగ్య సమాచారం నేరుగా వారి మొబైల్‌కు ఎస్ఎంఎస్ లేదా 'ఈ-ఆరోగ్యం' యాప్ ద్వారా అందుతుంది. ఈ డిజిటల్ డేటాబేస్ వల్ల భవిష్యత్తులో మహిళలు ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా పాత రిపోర్టులు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండానే సులభంగా వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి..

### 374 కోట్ల రూపాయల నిధులు

**హైదరాబాద్, మార్చి 11:** పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్స్ క్రింద ఎస్సీ విద్యార్థులకు బోధనా రుసుములు మరియు మెయింటెనెన్స్ చార్జీలను 2024-25 సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో చెల్లిస్తున్నాయన్న విషయమూ, అట్టి సొమ్ము విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటికి రూ. 374.00 కోట్ల నిధులు, రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన 83239 మంది ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడమైనది. ఇందులో రాష్ట్రప్రభుత్వం తన వాటా కింద రూ.173.00 కోట్లు విడుదల చేయగా కేంద్రప్రభుత్వం రూ. 201.00 కోట్లు విడుదల చేసింది. విద్యార్థులు తమకు చెందిన మెయింటెనెన్స్ అమౌంట్ ను మినహాయించుకుని, బోధానా రుసుమును (ట్యూషన్ ఫీజు) ఇతరేతర రుసుములను కళాశాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఉపకారవేతన నిధులు జమ చేయబడిన విద్యార్థుల వివరాలు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ ఈ-పాస్ లాగిన్స్ లో పొందుపరచడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాం. నిధులను విడుదల చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రివర్యులు ఆర్థిక శాఖామాత్యులు భట్టి విక్రమార్క రికి ఉపకారవేతనాలు పొందిన విద్యార్థులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నిధుల విడుదలకై విశేషమైన కృషి చేసిన ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఎస్సీ విద్యార్థులందరూ మనస్ఫూర్తిగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# 15న ఎల్‌బీ స్టేడియంలో ఇఫ్తార్ విందు

**హైదరాబాద్, మార్చి 11:** రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'దావత్-ఎ-ఇఫ్తార్' వేడుకను ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ బుధవారం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి స్టేడియంలోని వివిధ విభాగాలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను నిర్వహిస్తున్న మొదటి అధికారిక ఇఫ్తార్ విందు ఇదేనని, దీనిని అత్యంత ఘనంగా నిర్వహించాలని మంత్రి అజారుద్దీన్ ఆకాంక్షించారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మతపెద్దలు, వివిధ వర్గాల ప్రముఖులు హాజరుకానున్నారు. సుమారు 10 వేల మంది అతిథులు పాల్గొనే అవకాశం ఉన్నందున, ఎక్కడా ప్రోటోకాల్ లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు మరియు పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో బ్యారికేడింగ్ మరియు స్టేజ్ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు మరియు వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో డయాస్‌ను పూలతో అలంకరించాలని, సమాచార శాఖ ద్వారా ఎల్ఈడీ స్క్రీన్లు, ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



## విరిగిన విమాన ల్యాండింగ్ గేర్

### రన్‌వేపై థాయి విమానానికి తప్పిన ముప్పు

**హైదరాబాద్, మార్చి 11:** సాంకేతిక సమస్య, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో సహా ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే.. తాజాగా హైదరాబాద్ నుంచి బయలుదేరిన విమానంకి పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుంచి థాయిలాండ్ బయల్దేరిన ఎయిరిండియా విమానానికి (బోయింగ్ 737) ప్రమాదం తప్పింది. బుధవారం ఫుకెట్ ఎయిర్ ఫోర్టులో ల్యాండ్ అయిన వెంటనే నోస్ వీల్ (ఫ్రంట్ ల్యాండింగ్ గేర్) ఊడిపోయింది. దీంతో విమానం రన్ వే నుంచి పక్కకు జారింది. వెనుక టైర్ కూడా పేలిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానం తక్కువ వేగంతో ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ విమానంలో ఉన్న 133 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం



### 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

**లాస్ ఏంజిల్స్, మార్చి 11:** ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. 98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

## త్వరలో ఇరాన్‌తో యుద్ధం ముగిస్తాం: ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 11:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఇరాన్‌తో యుద్ధం ముగియవచ్చన్నారు. అమెరికా దళాలు ఇప్పటికే టెహ్రాన్ సైనిక సామర్థ్యాలపై భారీ నష్టాన్ని కలిగించాయని చెప్పారు. యుద్ధం జరుగుతుందని పేర్కొన్నారు. అనుకున్న సమయం కంటే చాలా ముందున్నామన్నారు. ఆరు వారాల్లో అనుకున్నదాని కంటే అధిక నష్టాన్ని కలిగించామని చెప్పారు. ఇప్పటికే ఇరాన్‌లోని అన్ని లక్ష్యాలనూ ఛేదించామని తెలిపారు. ఇరాన్ వద్ద ఇంకేమీ మిగల్లేదని వెల్లడించారు. తాను ఎప్పుడనుకుంటే అప్పుడు ఈ యుద్ధం ఆగుతుందని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. బుధవారం ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## 10మంది మావోల లొంగుబాటు

**ఒడిశా, మార్చి11:** దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం సాకారం కానుంది. ఒడిశాలోని కంధమాల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో నీతూ కూడా ఉన్నారని జిల్లా ఎస్పీ వెల్లడించారు. మావోయిస్టు పార్టీ స్టేట్ కమిటీ సభ్యురాలు ఆమె కొనసాగుతున్నారని చెప్పారు. వీరిపై మొత్తం రూ.1.65 కోట్ల రివార్డు ఉందని ఎస్పీ వివరించారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దేశంలో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశాలలో మాత్రమే మావోయిస్టుల ప్రభావం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రభావం అధికంగా ఉండడంతో.. పోలీసులతోపాటు కేంద్ర భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహించాయి. దీంతో ఈ రాష్ట్రంలో భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. దీనిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే భారీగా మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల కూంబింగ్ పెరగడంతో.. ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న జార్ఖండ్, ఒడిశాలోకి ప్రవేశించారు. ఆయా రాష్ట్రాల్లో సైతం పోలీసులు కూంబింగ్ చేపట్టడంతో.. వారంతా పోలీసుల ఎదుట లొంగిపోవడం మినహా గత్యంతరం లేని పరిస్థితి నెలకొంది. ఇంకోవైపు తెలంగాణ ప్రభుత్వం ఎదుట పలువురు మావోయిస్టు పార్టీ అగ్రనేతలు లొంగిపోయిన విషయం విదితమే. ఆపరేషన్ కగార్ ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్రం వడివడిగా అడుగులు వేస్తోంది.



# కేంద్రమాజీమంత్రి కావూరి మృతి

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం
- కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం



**హైదరాబాద్, మార్చి 11:** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోమన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. కావూరి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మరణం పట్ల కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీశాలి కావూరి అని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపించిన గొప్ప నాయకుడు కావూరి అని ప్రశంసించారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు, ముఖ్యంగా బీజేపీ కుటుంబానికి తీరని లోటని భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మృతికి మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కావూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పనబాక లక్ష్మి పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు కావూరి అని కొనియాడారు. మచిలీపట్నం, ఏలూరు నుంచి 5 సార్లు ఎంపీగా గెలిచిన నిబద్ధత గల నేతను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని లగడపాటి రాజగోపాల్ తెలిపారు.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

### 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్

### రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం


### సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# హార్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

- ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్, పలు నౌకలు ధ్వంసం



**టెహ్రాన్, మార్చి 11:** చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

## 17న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టీటీడీ

**తిరుమల, మార్చి 11:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ



కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరని టిటిడి తెలిపింది.



## సంపాదకీయం

# జల్‌జీవన్‌తో నీటి సమస్య పరిష్కారం అయ్యేనా ?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ధ వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019-2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ్' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల్' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగిం చేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరి పోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపో తున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృథా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్దం చేసుకోవాల్సి ఉంది.



# అమెరికా ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తాం

- ఇరాన్ సంచలన హెచ్చరిక
- టెక్ దిగ్గజాలపై దాడులకు సిద్ధమంటూ ప్రకటన
- గూగుల్, మైక్రోసాఫ్ట్ సంస్థలకు వార్నింగ్
- టెహ్రాన్ బ్యాంకుపై ఇజ్రాయెల్ దాడికి ప్రతికారం
- హోర్ముజ్ జలసంధి మూసివేతతో భారత్‌కు చమురు సెగ





**టెహ్రాన్/వాషింగ్టన్:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ 12వ రోజుకు చేరుకోవడంతో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత తీవ్రమయ్యాయి. ఇన్నాళ్లూ చమురు క్షేత్రాలు, సైనిక స్థావరాలకే పరిమితమైన దాడులు ఇప్పుడు ఆర్థిక కేంద్రాల వైపు మళ్లాయి. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తామని ఇరాన్ మిలిటరీ తాజాగా హెచ్చరించింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని కీలకమైన 'బ్యాంక్ సెపా'పై ఇజ్రాయెల్ క్షిపణి దాడి చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఇరాన్, ఇకపై తాము కూడా అదే రీతిలో బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ మిలిటరీ కమాండ్ 'ఖాటమ్ అల్ అన్బియా' విడుదల చేసిన హిట్ లిస్టులో అమెరికాకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు ఉన్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్విడియా, ఒరాకిల్ వంటి టెక్ సంస్థలు తమ లక్ష్యాలని ఇరాన్ ప్రకటించింది. గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థల కార్యాలయాలకు ప్రజలు దూరంగా ఉండాలని, కనీసం ఒక కిలోమీటర్ పరిధిలో ఉండవద్దని హెచ్చరికలు జారీ చేసింది. ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీయడం ద్వారా శత్రు దేశాలను లొంగదీసుకోవాలని వ్యూహరచన చేస్తోంది.

### భారత్‌పై తీవ్ర ప్రభావం

యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు కీలకమైన 'హోర్ముజ్ జలసంధి'లో రవాణా స్తంభించిపోయింది. దీనివల్ల భారతదేశం, చైనా వంటి ఆసియా దేశాలకు ముడిచమురు సరఫరా నిలిచిపోయి సంక్షోభం నెలకొంది. భారత్ తన అవసరాల కోసం గల్ఫ్ దేశాలపైనే ఎక్కువగా ఆధారపడుతుండటంతో, ఇక్కడ ఉద్రిక్తతలు పెరిగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది.

### రంగంలోకి అగ్రరాజ్యాలు

మరోవైపు ఇరాన్ వద్ద ఉన్న అణు నిల్వలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేశాయి. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ నివాసంపై జరిగిన దాడుల తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం ఇరుపక్షాలు రాజీ పడే సూచనలు కనిపించకపోవడంతో, ఈ 'ఆర్థిక యుద్ధం' ప్రపంచ మార్కెట్లపై ఎటువంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతోంది.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

- గల్ఫ్‌లో చిక్కుకున్న భారతీయులందరినీ క్షేమంగా తీసుకొస్తాం
- కేరళ పర్యటనలో కాంగ్రెస్, వామపక్షాల తీరుపై మండిపాటు



**తిరువనంతపురం, మార్చి 11:** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్
- పార్లమెంటరీ రాజకీయాల్లో ఇదో దురదృష్టకరమైన ఘటన అని వ్యాఖ్యలు



**ఢిల్లీ, మార్చి 11:** లోక్‌సభలో స్పీకర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయింది. అయితే ఈ ఓటింగ్‌కు ముందు అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రాహుల్ గాంధీ మోదీని కౌగిలించుకుని, తరువాత కన్ను గీటడం లాంటి చర్యలను గుర్తుచేశారు. దీనితో విపక్షాలు అమిత్ షాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నినాదాల మధ్యే, సభాపతి స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ఓటింగ్ నిర్వహించారు. దీనితో విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అనంతరం లోక్‌సభను జగదాంబికా పాల్ రేపటికి వాయిదా వేశారు.

### నిప్పులు చెరిగిన అమిత్ షా

అంతకు ముందు అవిశ్వాస తీర్మానంపై మాట్లాడుతూ అమిత్ షా విపక్షాలపై మండిపడ్డారు. లోక్‌సభ స్పీకర్ అధికార, విపక్షాలకు సమానంగా ప్రాతినిధ్యం వహించే ఒక నిష్పాక్షిక సంరక్షకుడని అన్నారు. ఓం బిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఖండించిన ఆయన, సభ అనేది పార్లమెంటరీ నిబంధనల ప్రకారమే నడుస్తుందని, ఆయా రాజకీయపార్టీల రూల్స్ ప్రకారం నడవదని స్పష్టం చేశారు. ఓం బిర్లాను స్పీకర్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో మాట్లాడుతూ అమిత్ షా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'స్పీకర్ చిత్తశుద్ధిని విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తడం దేశ ప్రజాస్వామ్య ప్రక్రియనే ప్రశ్నించడంతో సమానం. మనం మన హక్కుల గురించి మాట్లాడవచ్చు. కానీ ఎవరూ సభ నియమాలను ఉల్లంఘించలేరు. స్పీకర్ నిర్ణయాలతో మనం ఏకీభవించలేకపోవచ్చు. కానీ మనం ఆయన మాటలకు కట్టుబడి ఉండాలే తప్ప సందేహించకూడదు. భారత పార్లమెంటరీ చరిత్రలో లోక్ సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఇది నాలుగోసారి. గతంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్పీకర్‌పై ఎప్పుడూ అవిశ్వాస తీర్మానం పెట్టలేదు' అని అమిత్ షా అన్నారు.

### పరస్పర విశ్వాసం ఉండాలి!

'సభ పరస్పర విశ్వాసంతో నడుస్తుంది. అధికార పక్షానికి, ప్రతిపక్షానికి స్పీకరే సంరక్షకుడు. అందుకే నిబంధనలు రూపొందించబడ్డాయి. ఈ సభ ఒక సంతో (మార్కెట్ ప్లేస్) లేదా పండుగో కాదు. ఇక్కడ నిబంధనల ప్రకారమే ముందుకు సాగాలి. సభా నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదు' అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య గౌరవానికి చిహ్నమైన స్పీకర్‌పై ప్రశ్నలు లేవనెత్తడం అత్యంత విచారకరమని, అది పూర్తిగా ఖండించదగినదని అమిత్ షా అన్నారు. పార్లమెంటరీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పదాలను (అన్ పార్లమెంటరీ వర్డ్స్) తొలగించే అధికారం స్పీకర్‌కు ఉంటుందని, అలాంటి భాషను రికార్డుల నుంచి తప్పక తొలగించాలని అభిప్రాయపడ్డారు. చివరిగా "మీరు మీ హక్కులను కాపాడుకోవచ్చు. కానీ ప్రివిలేజ్ (ప్రత్యేక అధికారం) అనే భ్రమలో జీవించేవారిని వారి పార్టీగానీ, ప్రజలుగానీ రక్షించలేరు. అందుకే వారు క్రమంగా ప్రజల మద్దతును కోల్పోతున్నారు" అంటూ విపక్షాలపై ఆయన విమర్శలు గుప్పించారు.



# మహిళా సమస్యల పరిష్కారం కోసం జన్ సున్వాయ్

## రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ, మార్చి 11:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. బుధవారం విజయవాడలోని గోపాల్ రెడ్డి రోడ్డు నందుగల జల వనరుల నిర్వహణ, సమగ్ర రైతు శిక్షణ కేంద్రంలో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి వచ్చిన మహిళల ఫిర్యాదుల విచారణతో పాటు కొత్త ఫిర్యాదులను స్వీకరించి విచారించారు. అనంతరం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 9వ తేదీన నెల్లూరు జిల్లాలో జన్ సున్వాయ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టామన్నారు. ఈనెల 13వ తేదీ విశాఖపట్నంతో జన్ సున్వాయ్ కార్యక్రమం మొదటి దశ పూర్తవుతుందన్నారు. ఇప్పటినుంచి ప్రతి జిల్లాలో మహిళా సమస్యలపై జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. మహిళా సమస్యల పరిష్కారమే అజెండాగా వేగవంతంగా, పారదర్శకంగా సమస్యలను అధికారులతో కలిసి పరిష్కరిస్తామన్నారు. విచారణ అధికారుల పనితీరుపై బాధితులు అసంతృప్తి చెందితే వారి స్థానంలో మరో అధికారిని నియమించాలని జిల్లా ఎస్పీలకు సూచిస్తామన్నారు. జన్ సున్వాయ్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని పెండింగ్ కేసుల విచారణ తో పాటు కొత్త కంప్లెంట్‌లు కూడా రావడం ఇందుకు నిదర్శనమన్నారు. మహిళా జన్ సున్వాయ్ లో ఎక్కువగా గృహహింస, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, మోసపూరిత వివాహాలు, డొమెస్టిక్ వైలెన్స్, వంటి కేసులు ఎక్కువగా మహిళా కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. మహిళా సమస్యలను పరిష్కరించి వారికి అండగా నిలబడి పోరాటం చేయటానికి మహిళా కమిషన్ సిద్ధమన్నారు. న్యాయవాదులను పెట్టుకోలేని వారికోసం న్యాయవాదులను నియమించి వారికి న్యాయ సహాయం కూడా చేస్తామన్నారు. మహిళలను ఇబ్బందులకు గురి చేసే ఏ ఒక్కరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ పూజిత, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిపిఓ జ్యోతి, ఏసీపీలు వెంకటేశ్వరరావు, ప్రసాదరావు,దుర్గారావులు పాల్గొన్నారు

# తిరుమలపై తాడేపల్లి అనకొండలు

## భానుప్రకాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి, మార్చి 11:** తిరుమల శ్రీవారి ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు, బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాడేపల్లి ప్యాలెస్ (ముఖ్యమంత్రి జగన్ నివాసం) ఆదేశాలతోనే ఏడుకొండలపైకి 'అనకొండలను' పంపిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు ఎన్ని అనకొండలు వచ్చినా, సాక్షాత్తూ ఆదిశేషుడి స్వరూపమైన వేంకటేశ్వరుని ముందు అవి తోక ఆడించలేవని భానుప్రకాశ్ రెడ్డి మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఒక చిన్న ఘటనను ఇప్పుడే జరిగినట్లుగా చిత్రించి మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా చేసేందుకే వైకాపా ఇలాంటి కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. పరకామణిలో చోరీకి యత్నించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్యను తాము వెంటనే పట్టుకుని జైలుకు పంపామని, బంగారం కూడా రికవరీ చేశామని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సాక్షి పత్రిక కూడా ఆరోజే ప్రచురించిందని గుర్తు చేశారు. అయితే, భూమన కరుణాకర్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు (2023, జూన్ 13న) పరకామణిలో దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తి నుంచి విజిలెన్స్ అధికారి శివశంకర్ డబ్బులు వసూలు చేసి వదిలేశారని ఆరోపించారు. ఆ సమయంలో దొంగతో 'చెట్టుకింద పంచాయితీ' చేసి వాటాలు పంచుకున్నది ఎవరు? సాక్ష్యాలను మాయం చేసింది ఎవరు? అని భూమనను ప్రశ్నించారు. టీటీడీలో ఎటువంటి అవినీతి జరగలేదని, తాను తడిబట్టలతో కాణిపాకంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని భానుప్రకాశ్ రెడ్డి ప్రకటించారు. భూమన కరుణాకర్ రెడ్డి కూడా తాను టీటీడీలో కమీషన్లు తీసుకోలేదని ప్రమాణం చేయగలరా? అని సవాల్ విసిరారు. నెయ్యి కొరత ఉందంటూ తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం ముద్రించిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని, కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని భానుప్రకాశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదని, తామే తిప్పికొడతామని స్పష్టం చేశారు. టీటీడీకి ఉన్న విశ్వసనీయతను దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ కుట్రలు చేస్తోందని, దీనిని భక్తులు గమనిస్తున్నారని ఆయన అన్నారు.

# వివేకా హత్య కేసులో సుప్రీం విచారణ

## అవినాశ్ బెయిల్ రద్దు పిటిషన్లు తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, మార్చి 11:** మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో మూడో సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది చెప్పారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టును ఆశ్రయించ వచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని ఆదేశించింది. కడప వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటీషన్లను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. మూడో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు న్యాయస్థానానికి సీబీఐ అధికారులు తెలిపారు. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది వెల్లడించారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సుప్రీంకోర్టుకు సునీత తరఫు న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు, ఆధారాల కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఛార్జిషీట్ దాఖలు పూర్తి అయినందున నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. నిందితుల బెయిల్ రద్దు చేయాలని దర్యాప్తు సంస్థ, సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ట్రయల్ త్వరగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది.

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

మొదటి పేజీ తరువాయి

ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా




వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మెంర్జ్న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సిడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్టను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

## ఎల్అండ్‌టీ స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం

## సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

**అమరావతి, మార్చి 11:** రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్అండ్‌టీ స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగిసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్ల అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

### అగ్నిప్రమాదంపై హోంమంత్రి విచారణ

అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి



పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు. అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్అండ్‌టీ సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో పరిసరాల్లో దట్టంగా పొగ అలముకొంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు. అయితే ఘటనపై అనుమానాలు రావడంతో విచారణకు ఆదేశించారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా ఏవీఎస్ఎస్ఎన్‌రాజు

**అమరావతి, మార్చి 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు చైర్మన్‌తో పాటు సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈమేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా వెటుకూరి ఏవీఎస్ఎస్ఎన్ రాజు నియమితులయ్యారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా చల్లా మధుసూదన్ రావు, కె.జి. వెంకట పద్మలత, దొని శ్రీనివాస మూర్తి, వుండవల్లి గాంధీ బాబు, మండల గంగా సూర్యనారాయణ, ఎం. భవరాజు పద్మావతిలను ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ చైర్మన్, సభ్యులు పదవీ స్వీకరణ చేసిన తేదీ నుంచి మూడు సంవత్సరాల పాటు లేదా చైర్మన్‌కు 65 ఏళ్లు, సభ్యులకు 60 ఏళ్లు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారు.

# ఆంధ్రాను అప్పుల కూపంలో ముంచేసారు

మొదటి పేజీ తరువాయి

తాము చెబుతున్న విషయాలనే కాగ్ రిపోర్టు కూడా ధృవీకరించిందని ఆయన స్పష్టం చేశారు. "చంద్రబాబు ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతోంది. 2024-25 బడ్జెట్‌లో ప్రభుత్వం చూపిన అప్పులు రూ. 60,485 కోట్లని చెబితే, కాగ్ రిపోర్టు మాత్రం అదే ఏడాదిలో జరిగిన అప్పులు రూ. 81,071 కోట్లని తేల్చి చెప్పింది. అంటే సుమారు రూ. 20 వేల కోట్ల వ్యత్యాసం ఉంది" అని జగన్ వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రాబడులు రూ. 1,68,024 కోట్లు మాత్రమేనని, ఖర్చులు మాత్రం రూ. 2,49,906 కోట్లకు చేరాయని తెలిపారు. రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని విమర్శించారు. నెట్ బారోయింగ్ సీలింగ్ పరిమితిని కూడా దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ. 3.31 లక్షల కోట్లు అయితే, ఈ రెండేళ్లలోనే చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ. 3.2 లక్షల కోట్లకు చేరాయని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో



విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగానే ఆదాయాలు రావడం లేదని జగన్ ఆరోపించారు. "ఇసుక, మట్టి, లిక్కర్, భూములు.. దేన్నీ వదలడం లేదు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు. విశాఖపట్నంలో రూ. 5 వేల కోట్ల విలువ చేసే 54 ఎకరాల ప్రభుత్వ భూములను ముఖ్యమంత్రి బంధువు కబ్జా చేస్తున్నారు" అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ బోర్డులను పీకేసి, రాబందుల్లా ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో కనీస నగదు నిల్వలు ఉండే రోజులు పడిపోయాయని జగన్ తెలిపారు. "ఏ కష్టాలు లేనప్పటికీ 2024-25లో నగదు నిల్వలు ఉన్న సమయం కేవలం 8 రోజులకు పడిపోయింది. 365 రోజుల్లో 357 రోజులు మినిమం బ్యాలెన్స్ కూడా ట్రెజరీల్లో లేదు. ఆర్‌బీఐ అడ్వాన్స్‌లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ హయాంలో కోవిడ్ ఉన్నా, ఆదాయాలు తగ్గినా హామీలు నెరవేర్చామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిపోయిందని ఆయన అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలకు ఒరిగింది సున్నా అని, రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# కేజీబీవీ నస్కల్‌లో "షీ" టీం అవగాహన కార్యక్రమం

● మహిళల భద్రతపై పోలీసుల చైతన్యం



**పరిగి మండలం, మార్చి,11(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా, అలాగే పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజీబీవీ నస్కల్ పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీం ఇన్‌చార్జ్ శ్రావంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై బి. మోహన్ కృష్ణ, కేజివిబి స్పెషల్ ఆఫీసర్ సఫియా సుల్తానా బేగం, స్థానిక సిహెచ్ సి డాక్టర్ సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు తోపాటు ఉపాధ్యాయులకు మహిళల భద్రత, చట్టాలు అలాగే సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, అత్యవసర సహాయ నంబర్లు డయల్ 100, షీ టీం -- 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ 1930) విస్తృతంగా వివరించారు. విద్యార్థినులు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు,విద్యార్థినులు, షీ టీం సభ్యులు బి. సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లిలోపారిశుధ్య కార్యక్రమం

● ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా OHSR శుభ్రం



**చేవెళ్ల మార్చి :11 (సమయం న్యూస్) :** షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ స్వాతి మాణిక్యం గౌడ్ , గ్రామ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలో వాటర్ ట్యాంక్ దగ్గర పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, తొలగించి, ాూ= ( ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ను శుభ్రం చేయడం జరిగింది. అలాగే త్రాగునీరు వద్ద క్లోరినేషన్ కూడా చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ స్వాతి మాణిక్యం గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే గ్రామంలో అంటు వ్యాధులు రాకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బొబ్బని నవనీత ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ పసుల గోపాల్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఆశిగారి మల్లేష్, సమ్మి కిష్టయ్య, తమ్మలి నరేష్, వడ్ల దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చందన్ వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ క్యాంప్ ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య.





**చేవెళ్ల మార్చ్ 11 ( సమయం న్యూస్) :** షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన చేవెళ్లే శాసనసభ్యులు కాలే యాదయ్య. ఉచిత రక్త పరీక్షలు, బీపీ, షుగర్, టైఫాయిడ్, మలేరియా, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ చందనవెల్లి గ్రామ ప్రజలకు నాయకులకు ఆరోగ్యశాఖ సిబ్బందికి నా యొక్క హృదయపూర్వక వందనాలు అని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం. ఈరోజు మీ అందరితో కలిసి చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన అంశం. గ్రామస్థాయిలోనే మంచి వైద్య సేవలు అందించాలని మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపితం చేస్తూ అవసరమైన డాక్టర్లు సిబ్బంది వైద్య సదు-పాయాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాము. చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో అని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిన నేను ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నాను. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి, అధికారులు, డాక్టర్లు, చందనవెల్లి గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ టీచర్ సురేందర్ రెడ్డి, రుద్రారం సర్పంచి యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS
- ఆన్ సైట్ FIR నమోదు విధానాన్ని అమలు చేయాలి.
- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పెంచాలి
- మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**నారాయణపేట, మార్చి,11(సమయం న్యూస్) :** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వారికి పోలీసులంటే భరోసా భద్రత కలిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ తెలిపారు. బుధవారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శ్రూూ నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రికార్డులు, నమోదు అవుతున్న కేసుల వివరాలు పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయిన వెంటనే బాధితులకు రిసిప్ట్ మరియు ఎఫ్ ఐ ఆర్ కాపీ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్-100 కాల్స్‌కు బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచుతూ గ్రామాలను తరచూ సందర్శించాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, ాణూ బియ్యం, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

● సమర్పించిన జాగృతి

## జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి



**హైదరాబాద్, మార్చి, 11సమయం న్యూస్ :** వెలుగుమట్ల భూదాన్ భూముల ప్రజలకు జరిగిన అన్యాయం, శాంతియుతంగా ఉన్న నిరసనకారుల పట్ల ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరుపై బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ ని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె,శివశంకర్లుకలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి కె.శివశంకర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూములలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాల ఇళ్లను ఎలాంటి ప్రత్యామ్నాయ పునరావాసం చూపకుండా, వారి భద్రతను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత అమానవీయమైనది అని అన్నారు. నిరుపేదల జీవనోపాధిని దెబ్బతీసే ఈ చర్యలకు నిరసనగా,బాధిత కుటుంబాలకు అండగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమానుషంగా, అక్రమంగా అరెస్ట్ చేసి కవితక్కను హైదరాబాద్ తీసుకురావడంతో నిరవధిక నిరాహార దీక్షకు పూనుకొని గత రెండు రోజులుగా చేస్తున్న తరుణంలో ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనంలా కేవలం మూడు వందల పదకొండుమందికి 75 గజాల ఇంటి స్థలంతో ఇల్లు నిర్మాణం చేస్తామంటూ టోకన్ ఇచ్చి మిగతా కొద్ది మందికి మాత్రమే సొంత ఊరులో ఇస్తామంటూ, కొంతమందిని అనర్హులుగా చెప్పడం అప్రజాసామ్యం అని అన్నారు. భూదాన్ ఉద్యమం ద్వారా నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లోంచి వారిని గెంటివేయడం, అణగారిన వర్గాల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలా వారి ఇళ్లను నేలమట్టం చేయడం సామాజిక న్యాయానికి గొడ్డలిపెట్టు లాంటిదని వారు అన్నారు

**మా ప్రధాన డిమాండ్లు:** తక్షణ పునరావాసం: ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాలకు తక్షణమే న్యాయమైన, మానవీయమైన పునరావాసం కల్పించాలి. హక్కుల రక్షణ: బాధిత కుటుంబాల జీవనోపాధికి, వారి హక్కులకు తక్షణ భద్రత కల్పించాలి. శాంతియుత చర్చలు: ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారుల ఏకపక్ష నిర్ణయాలు కాకుండా, బాధితులు మరియు వారి ప్రతినిధులతో తక్షణమే నిర్మాణాత్మక చర్చలు ప్రారంభించాలి.

**వేధింపులు ఆపాలి:** న్యాయం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై ఎలాంటి పోలీసు కేసులు, బెదిరింపులు, లేదా వేధింపులకు పాల్పడకూడదు. వెలుగుమట్ల నిరుపేదల ఆక్రందనలను జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకొని వారికి సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు వారితో పాటు రయకంటి జగన్,అన్నబోయిన శ్రీశైలం,విజయ భార్గవ రెడ్డి, సిహ్ వీరేష్ ప్రకాశ్ జాగృతి నాయకులు పాల్గొన్నారు.



# అండూర్ వార్డుల్లో 'వుమెన్ ఫర్ ట్రీ' కార్యక్రమం

**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 11 (సమయం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని అండూర్ గ్రామంలోని 13, 14 వార్డుల్లో బుధవారం 'వుమెన్ ఫర్ ట్రీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. అమృత్ పథకం కింద నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను చురుకుగా భాగస్వామ్యం చేయించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళకు ఒక మొక్కను బాధ్యతగా అప్పగిస్తూ, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. మొక్కలను నాటి వాటిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలని అధికారులు సూచించారు. అలాగే అండూర్ 13, 14 వార్డుల్లో నగర అభివృద్ధి ప్రణాళికపై స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి చర్చించి చేయాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్,మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, పరమేశ్వర్ రెడ్డి, బేలి కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 11 (సమయం న్యూస్):** బొల్లారం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల జిల్లా, డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చెందడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇస్రో మిషన్ వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెడ్‌మాస్టర్ మంగీలాల్ ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు జాతీయ నాయకుల చరిత్రను ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా పెన్షన్ పంపిణీ

-- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**పటాన్ చెరు (గుమ్మడిదల), మార్చి 11 (సమయం న్యూస్):** వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడకుండా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో ఇప్పటివరకు పెన్షన్లు పోస్టాఫీస్ కార్యాలయం ద్వారా పంపిణీ చేయబడుతున్నాయి. అయితే అక్కడ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సరైన వసతులు లేకపోవడంతో ఎండైనా, వర్షమైనా నిలబడి పెన్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని మహిళా సంఘం కార్యాలయంలోనే పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని చైర్మన్ తెలిపారు. బుధవారం వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరికీ సౌకర్యవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, కత్తుల రమేష్, మేడిపల్లి మురళి, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, హుస్సేన్, సారెడ్డి వెంకట్రాం రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మద్ది శేఖర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, మహిళా సంఘాల సభ్యులు, నిర్వాహకులు మరియు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు..మంచిదే

- అలాగే కేసులు ఎత్తివేయండి
- భూదాన భూములపై శ్వేత పత్రం ప్రకటించండి
- మిగతా లబ్ధిదారులకు కూడా ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వండి
- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్



**ఖమ్మం , మార్చి 11 : ( సమయం న్యూస్ ) :** ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను గుర్తించి , వెలుగుమట్ల లోని భూదాన భూముల లబ్ధిదారులకు ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వడంమంచి నిర్ణయం , అలాగే భూదాన భూముల అం శంలో అరెస్టు కాబడ్డ వారందరి పైకేసులు ఎత్తివేసి , భూదా న భూముల మొత్తం వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలని , మిగతా లబ్ధిదారులకు సైతం ఇక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్బుధ వారం ఒక ప్రకటనలోడిమాండ్ చేశారు. పి భూదాన భూముల

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని , మిగతా లబ్ధిదారులకు కూడాఇక్కడే ఇళ్ల స్థలాలు ఇ చ్చి న్యాయం చేయాలని కోరారు. వారంతా పేదలు , నిజమైన లబ్ధిదారులు గా భావించారు కాబట్టే అధికారులుఆ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనినిర్ణయించుకున్న విషయంస్పష్టంగా అర్థం చేసుకుంటే మరి కేసులు ఎందుకు ,ఆందోళనలు ఎందుకు ? కూల్చివేతలు ఎందుకు ? జరిగాయో వివరించాలని తెలిపారు. ఇతరచోట్ల నుండి వచ్చిన లబ్ధిదారులకు వారి సొంత ప్రాంతాలలోనే ఇళ్లస్థలాలు కేటాయిస్తామనడం సమంజసంగా లేదన్నారు. వారికి కూడా ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూదాన బోర్డు చైర్మన్ చెప్తున్నదానికి విరుద్ధంగా అధికారులు భూదాన భూముల లెక్కలను తగ్గించి చెప్పటం వెనుక కుట్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. 62 చిల్లర ఎకరాల స్థలాన్ని 31 ఎకరం వరకుకుదించిఇదే భూదాన భూమి మొత్తం అనడం భావ్యం కాదన్నారు. అసలు వెలుగుమట్ల లోఅది కారులు పేర్కొంటున్న సర్వే నెంబర్లను అనుసరించి మొత్తం భూదాన భూమి ఎంత ఉందని , ప్రవేట్ భూమి ఎంత ఉంది ? ప్రభుత్వ భూమి ఎంత ఉంది ? ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నే కాకుండా మొత్తం రాష్ట్రవ్యాప్తంగా భూదాన భూమి ఎంత ఉంది ? ఎవరెవరి చేతులలో ఎంత భూమి ఉందో ?

ఎవరెవరు ఆక్రమించుకున్నారు ? ప్రభుత్వమే తన అవసరాలకు ఎంత ఉంచుకున్నది ? అనే అంశాలపై సమగ్ర వివరాల ను అందించేందుకు గాను శ్వేతాపత్రంప్రకటించాలని డిమాండ్ చేశారు. తెల్లారుజానే అమానుషంగా ఇళ్లు కూల్చి వేత ఘటనలో మద్దతు ప్రకటించిన వారి పై , ప్రశ్నించిన వారి పై , పాత్రికేయుల పై కేసులు నమోదు చేయడం అన్యాయం , వెంటనే కేసులు చేయడంతో పాటు ఈ ఉదంతంలో అతి ఉత్సాహం చూపించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

# డ్రగ్స్‌కు నో చెప్పిన విద్యార్థులు

- నారాయణపేటలో ప్రహరీ క్లబ్ అవగాహన కార్యక్రమం విజయవంతం
- పోలీస్ విభాగం EAGLE సహకారంతో నిర్వహణ
- డ్రగ్ నిర్మూలనకు విద్యార్థుల ప్రతిజ్ఞ



**నారాయణపేట, మార్చి,11(సమయం న్యూస్) :** నారాయణపేట: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రహరీ క్లబ్ సభ్యులకు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై నిర్వహించిన జిల్లా స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పోలీస్ విభాగంలోని EAGLE విభాగం సహకారంతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో 2025 సంవత్సరానికి సంబంధించిన ఎస్ ఎన్ డి పి రిపోర్ట్‌లో కేసులు నమోదు అయిన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపిక చేసిన 20 పాఠశాలల నుండి ప్రహరీ క్లబ్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహనఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై శిరీష విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ఆరోగ్యంపై మరియు భవిష్యత్తుపై వాటి దుష్ప్రభావాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని, విద్యార్థుల చదువు మరియు జీవిత లక్ష్యాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. స్నేహితుల ప్రభావం లేదా ఆసక్తి వల్ల డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మంచి స్నేహితులను ఎంచుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం మరియు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండడం ద్వారా డ్రగ్స్ నుండి దూరంగా ఉండవచ్చని సూచించారు.

**పోలీస్ శాఖ వ్యూహాలపై సూచనలు...**ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. పాఠశాల స్థాయిలో డ్రగ్స్ నివారణకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించి, అనుమానాస్పద పరిస్థితులు గమనించినప్పుడు వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.

**ప్రహరీ క్లబ్‌ల పాత్ర కీలకం...**ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి అలవాట్లు పెంపొందించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు వ్యక్తి ఆరోగ్యం, చదువు మరియు కుటుంబ భవిష్యత్తును దెబ్బతీస్తాయని తెలిపారు. విద్యార్థులు తమ సమయాన్ని చదువులు, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలలో వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్‌లు విద్యార్థులను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**విద్యార్థులే మార్పుకు దూతలు....**సీఎంఓ రాజేందర్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రహరీ క్లబ్ సభ్యులు తమ పాఠశాలల్లో ఇతర విద్యార్థులకు కూడా అవగాహన కల్పించేలా ముందుండాలని సూచించారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు కలిసి పని చేస్తే పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

**డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ...**కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. చివరగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని ఏఎంఓ విద్యాసాగర్ మరియు సీఎంఓ రాజేందర్ కుమార్ సమన్వయం చేసి నిర్వహించారు.జిల్లా విద్యాధికారి నారాయణపేట జిల్లా



# వేసవిలో తాగునీటికి ప్రత్యేక చర్యలు

-- అన్నారం 8వ వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

**పటాన్ చెరు (గుమ్మడిదల), మార్చి 11 (సమయం న్యూస్):** వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పురపాలక సంఘం తరపున ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు.గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం 8వ వార్డులో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ గత కొన్ని నెలలుగా సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి చర్యలు తీసుకొని ప్లాంట్‌కు మరమ్మత్తులు చేపట్టి తిరిగి ప్రారంభించేలా ఏర్పాట్లు చేశారు.బుధవారం వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో పురపాలక సంఘం పరిధిలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తుపాకుల రాధిక, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, గోకర్ నిర్మల గౌడ్, మద్ది సోనీ రెడ్డి, నాయకులు రుక్మారెడ్డి, జయశంకర్ గౌడ్, వెంకట్రాం రెడ్డి, తుపాకుల రాజు, హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి తదితరులు, నాయకులు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# రుక్మాపూర్ గ్రామంలో అక్రమంగా నిలిచి ఉన్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

- అక్రమా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు పెద్దముల్ ఎస్సై ప్రశాంత వర్ధన్
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు

**పెద్దముల్ మండలం, మార్చి,11(సమయం న్యూస్) :** పెద్దముల్ మండలం లోని రుక్మాపూర్ గ్రామం లో పెద్దేముల్ పోలీస్ వారు పికెట్ లో ఉండగా ట్రాక్టర్ నెంబర్ ఖా15ఖజ8250 ను ఆపి తనిఖీ నిర్వహించగా అందులో ఇసుక లోడ్ ను గమంచి దానికి గల అనుమతి పత్రాలను అడగగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తునని ట్రాక్టర్ డ్రైవర్ కుర్వ కిరణ్ కుమార్ తెలుపగ అట్టి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి.



**మద్దూరు మున్సిపల్ ,(మం) మార్చి,11(సమయం న్యూస్) :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరవ రోజు బుధవారం మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులతోపాటు విద్యార్థిని,విద్యార్థులు కళాశాల ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు .

# పారిశుద్ధ్యమే ప్రజల ఆరోగ్యానికి ఆరంభం చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య





**చేవెళ్ల మార్చి 11 (సమయం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం, మున్సిపాలిటీలోని దామరగిద్ద (9 వ వార్డు), పామేనా ( 8 వార్డు) లో నిర్వహించిన "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాలని తెలిపారు. అలాగే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తమ తమ చెత్తబుటలలో వేసి చెత్త బండిలో వేయాలని అన్నారు . ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పరిశుద్ధానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక గ్రామ ప్రజలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాల యాదయ్య



**చేవెళ్ల మార్చ్ 11 ( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆషాభావం వ్యక్తం చేశారు అని అన్నారు.

# ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ.

- జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి

**నారాయణపేట,మార్చి,11(సమయం న్యూస్) :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 12వ తేదీ (గురువారం) నారాయణపేట లోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన నారాయణపేట జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

# సీసీ రోడ్డును ఆక్రమించుకొని ఉన్న అక్రమ కట్టడాలను అన్నింటిని తొలగించండి కమిషనర్ గారు

- బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు గండేటి గాయత్రి గౌడ్
- అక్రమ కట్టడాలకు ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు
- వెంటనే అధికారులు అక్రమంగా నిర్మించిన అన్నింటిని
- తొలగించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



**చేవెళ్ల మార్చి :11 (సమయం న్యూస్) :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్డుపై అక్రమంగా కొందరు కట్టడాలు నిర్మించారని బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు గండేటి గాయత్రి గౌడ్ ఆరోపించారు. కాలనీ వెంచర్ 11 ఎకరాల లే అవుట్ ప్రకారం 60 అడుగుల సీసీ రోడ్డుపై కొందరు గృహ యజమానులు మెట్లు, కార్ పార్కింగ్ కొరకు రేకుల షెడ్లు, దుకాణాలకు డబ్బాలు, ఫుట్పాత్ కబ్జా చేసి జాలీలు నిర్మించడంతో రహదారి ఇరుకుగా మారిందని కాలనీవాసులు తెలిపారు. లక్ష రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను డ్రిల్లింగ్ యంత్రంతో నల్ల కలెక్షన్లు తీసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి వారిపై మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇల్లు నిర్మించుకున్న వారు తమ వాహనాలకొరకు స్థలాలు కేటాయించకపోవడంతో రోడ్డుపైనే వారి వాహనాలు నిలిపివేస్తున్నారు. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాల్లో మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, కాలనీ వాసులందరికీ చట్టరీత్యా న్యాయం చేయాలని బిజెపి నేత గాయత్రి డిమాండ్ చేశారు.

# నేడు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం

- కాంటాక్ట్ నంబర్ 0850 6281182 మార్చ్ 12వ తేదీ,
- నేడు (గురువారం )రోజు ఉదయం 11:00 to 12:00 వరకు




**నారాయణపేట, మార్చి,11(సమయం న్యూస్) :** ప్రజల సమస్యలను తెలుసుకోవడం, పరిష్కరిఁచడంలో భాగంగా నేడు తేది:12.03.2026 (గురువారం) రోజున జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రజలు, పిర్యాదుదారులు కాల్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నంబర్: 0850 6281182 కు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# రాయచూర్ బంద్ నేపథ్యంలో వాహనాలను యాద్గిర్ వైపు మళ్లింపు

-- మక్తల్ సీఐ రామ్ లాల్

-- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు




**మక్తల్ మున్సిపల్(మం)మార్చి,11(సమయం న్యూస్) :** కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో కొనసాగుతున్న బంద్ నేపథ్యంలో తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల ద్వారా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాయచూర్ వైపు వెళ్లే వాహనాలను కృష్ణ మండలం టై రోడ్ జంక్షన్ వద్ద నిలిపి యాద్గిర్ వైపు మళ్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బంద్ కారణంగా రాయచూర్ వైపు ప్రయాణించే వాహనాలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణం చేయాలని సూచించారు. రాయచూర్ వైపు వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అక్కడే బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ బందోబస్తులో ఎస్సై లు ఎస్.ఎం. నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచులకే అంగన్వాడి బాధ్యతలు: ఏపీ మిథున్ రెడ్డి




**మహబూబ్ నగర్, మార్చి 11, సమయం న్యూస్,** టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబ్ నగర్ ఏపీ మిథున్ రెడ్డి గారు మాట్లాడుతూ, నూతన సర్పంచులకు కొత్త అధికారాలను కట్టబెడుతూ కీలక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ గతంలో అంగన్వాడీ బడులలో అంగన్వాడీ టీచర్, ఆయా, ప్రాథమిక విద్య గ్రామీణ ప్రాంతంలో కొనసాగుతుంది. గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల తనిఖీ, బాధ్యత, బాగోగులను చూసే బాధ్యత సర్పంచులకు ఉంటుంది. వీటిపై అధికారాలను నూతన సర్పంచులకు అధికారాలను అప్పగిస్తూ ఇటీవల జారీ చేసిన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం తెలియజేశారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

-- జిన్నారం తహసీల్దార్ దేవదాస్



**పటాన్ చెరు(జిన్నారం), మార్చి 11 (సమయం న్యూస్):** ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిన్నారం తహసీల్దార్ దేవదాస్ హెచ్చరించారు. బుధవారం జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 181లో ప్రభుత్వ భూమిపై నిర్మించబడిన అక్రమ గృహాలను అధికారుల సమక్షంలో కూల్చివేశారు. ఈ కూల్చివేత కార్యక్రమాన్ని జిన్నారం తహసీల్దార్ దేవదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అక్రమ నిర్మాణాలపై ముందుగా గుర్తింపు చేసి నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన గృహాలను జేసీబీ యంత్రాల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దేవదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని వ్యక్తిగత అవసరాల కోసం ఆక్రమించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వాటిని వెంటనే తొలగించడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. అక్రమ నిర్మాణాల తొలగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం గిర్దావర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలో AXL (Accelerated Learning) కార్యక్రమం

- 26 ఎంపిక చేయబడ్డ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం
- జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, నారాయణపేట




**నారాయణపేట, మార్చి,11(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో AXL (Accelerated Learning) కార్యక్రమాన్ని అమలు చేస్తున్న 26 ఎంపిక చేయబడ్డ పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఖీాచీ -- AXL (Accelerated Learning) అమలు పై రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ గర్ల్స్ స్కూల్ నారాయణపేట లో నిర్వహి ంచబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో 61 మంది ఉపాధ్యా యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీ ఎం ఓ రాజేంద్ర కుమార్, ఏ ఎం ఓ విద్యాసాగర్ మరియు జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ ప్రారంభించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు AXL (Accelerated Learning) కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, తాజాగా విడుదల చేసిన AXL App eT]jáTT Dashboard వినియోగంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల అభ్యాస ప్రగతిని సక్రమంగా నమోదు చేయడం, విశ్లేషించడం మరియు బోధనను మెరుగుపరచడంలో ఈ డిజిటల్ సాధనాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎం ఓ విద్యాసాగర్ పాఠశాలలో సీ-గ్రేడ్ విద్యార్థులకు ఏ ఎక్స్ ఎల్ (ూాశూ) కార్యక్రమం ఎలా ఉపయోగపడుతుందో రెండు ఉదాహరణలతో వివరిస్తూ, ఈ విధానం ద్వారా వెనుకబడిన విద్యార్థులను దశలవారీగా అభ్యాసంలో ముందుకు తీసుకురావడం సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా ఋుంష్ట్రఎశ్రీుతీs ద్వారా ప్రతి విద్యార్థి అభ్యాస ప్రగతిని ప్రత్యేకంగా పరిశీలించే అవకాశం ఉందని కూడా వివరించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థుల ఏ ఎక్స్ ఎల్ (ూాశూ) ప్రగతి వివరాలు, రిపోర్టులు మరియు స్కూల్ రిజిస్టర్ల ఆధారంగా చర్చలు నిర్వహించి అమలు విధానంపై మార్గదర్శకాలు పొందారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ సాయంత్రం 4:00 గంటలకు శిక్షణ కేంద్రం నుండి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జూమ్ (శ్రీశీఎ) సమావేశంలో కూడా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా హరిసుధన్, నరేష్, శంకర్, సురేందర్, రమ్య మరియు భీమేశ్వరి వ్యవహరించారు.

# విద్యతోపాటు నైపుణ్యం తప్పనిసరి

- టెక్నాలజీని అందుపుచ్చుకోవాలి
- AEDP (అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్) కోర్సుల్లో చేరాలి
- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా




**కరీం నగర్ మార్చి11( సమయం న్యూస్). :** ప్రస్తుత రోజుల్లో విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని, అప్పుడే ఉపాధి మార్గాలు లభిస్తాయని విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి యోగితారాణా అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు "అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం" కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మార్కులతో పనిలేదని, మంచి స్కిల్స్ కనబరిచిన వారే రాణించగలరని అన్నారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో "అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్" (ఏ.ఈ.డి.పీ) కోర్సుల ద్వారా విద్యార్థులకు చదువుతోపాటు వృత్తివిద్య, నైపుణ్య రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది 1200 మంది ఈ శిక్షణ పూర్తి చేసుకొని, పలు రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ ఏడాది 8 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఏఈడీబీ కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఏ.ఈ.డి.పిపై అధ్యాపకులకు త్వరలో శిక్షణ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సి పాళు విద్యార్థులను ప్రోత్సహించి ఏఈడిపి కార్యక్రమంలో 100 శాతం సీట్లను నింపాలని కోరారు. ఉన్నత విద్యాశాఖ కమి షనర్ దేవసేనా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్ప దని, విద్యార్థులు పలు రంగాల్లో శక్తి సామర్థ్యాలు చాటేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కళాశాలల నుండి విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను నేర్చుకుని వెళ్లాలని తెలిపారు. ఏ ఈ డి పి ద్వారా శాతవాహన యూనివర్సిటీ పరిధి లోని కళాశాల విద్యార్థుల ందరూ ఉన్నత శిఖరాలను చేరుకో వాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లా డుతూ విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యం నేర్చుకొని భవిష్య త్తులో స్థిరపడడానికి ఏఈ డిపి ఒక మంచి వేదిక అని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ సహకారంతో అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని వివిధ రంగాల్లో శిక్షణ పొందాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోం దని తెలిపారు. ప్రతి విద్యార్థి తమలో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికి తీసి ఈ శిక్షణల ద్వారా మరింత పట్టు సాధించాల ని సూచించారు. శాతవాహన వైస్ ఛాన్సిలర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఏ ఈ డి పి కార్యక్రమాలపై యూనివర్సిటీ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా అనేక మంది విద్యార్థులకు ఏఈడిపి కార్యక్రమం ద్వారా శిక్షణలు ఇప్పించి తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, శాతవాహన రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# జనాభా లెక్కల విధులు సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల మార్చి 11,( సమయం న్యూస్) :** జనాభా లెక్కల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి జిల్లాలోని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనాభా లెక్కల విధులను సక్రమంగా నిర్వహించాలని, తద్వారా ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వానికి అవగాహన వస్తుందని తెలిపారు. జనాభా లెక్కల ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగం, ఇతర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో జనాభా గణనను నిర్వహించడానికి చర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోప రహితంగా పూర్తి చేయాలని, జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అభివద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. వయస్సు, విద్యార్హత,వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని, 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. మొదటి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల భవనాలు, కుటుంబ వివరాలను, 2వ దశలో వ్యక్తిగత వివరాలనుసేకరించడం జరుగుతుందని, దేశంలోనే తొలిసారిగా డిజిటల్ పద్ధతి ద్వారా జనాభా గణనను పూర్తిగాచేపట్టడం జరుగుతుందని తెలిపారు. జనాభా గణనలో అందరూ పాల్గొని వాస్తవ వివరాలను వెల్లడించాలని, ఎవరి వివరాలు బహిర్గతం కాకుండా, సర్వర్‌లో నేరుగా నిల్వ ఉండేలా సాంకేతికతను ఉపయోగించడం జరుగుతుందని తెలిపి. స్వీయ ప్రకటన చాలాముఖ్యమని, అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేయాలని, అధికారులు ప్రతి రోజు జనాభా గణన ప్రక్రియను సమీక్షించాలని, నిర్ణీత కాలపరిమితి లోపు జనాభా గణన ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేయడానికి అందుబాటులో ఉన్న సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జనాభా గణన ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యుత్ రంగంలో కీలక నిర్ణయం

- రైతుల కోసం ప్రత్యేకంగా TGRPDCL డిస్కం ఏర్పాటు.
- కొత్త డిస్కం పరిధిలోకి వ్యవసాయ కనెక్షన్లు,
- లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ సేవలు

**హైదరాబాద్, మార్చి 11,( సమయం న్యూస్).** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న మూడవ విద్యుత్ పంపిణి సంస్థ రూపుదిద్దుకుంది. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ (ు+తూాణజూ) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ రెండు డిస్కంలు పనిచేస్తున్నాయి. తాజాగా మూడవ డిస్కంగా ను బుధవారం, మార్చి 11, 2026న అధికారికంగా ఏర్పాటు చేశారు. కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలోని దీ బ్లాక్ లో యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంగా ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త సంస్థ పరిధిలోకి రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు (Lift Irrigation Schemes), CPWS / మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ఙ సీవరేజ్ బోర్డు (ఎవీఔూాదీ) పరిధిలోని కనెక్షన్లు, LT VI-B కేటగిరీ పరిధిలోని మునిసిపల్ నీటి సరఫరా కనెక్షన్లు పరిధిలోకి రానున్నాయి:ు+తూాణజూ డిస్కం, వ్యవసాయం, జూఔ/మిషన్ భగీరథ, ఎవీఔూాదీ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మరియు ప్రత్యేక ఖ=లు (ూ ఎ×-దీ) ద్వారా మునిసిపల్ నీటి కనెక్షన్లకు విద్యుత్ సరఫరా విస్తరణ, కేటాయించినూూూ వాటా ప్రకారం విద్యుత్ కొనుగోలు నిర్వహణ, కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల బోర్డింగ్ ప్రక్రియ నిర్వహణ, ు+తూాణజూ పరిధిలోని ఆస్తులు (ఖ=లు మరియు ూ లైన్లు) నిర్వహణ మరియు మెయింటెనెన్స్, లిఫ్ట్ ఇరిగేషన్, జూఔ మరియు ఎవీఔూాదీ వంటి సంస్థల వినియోగ విద్యుత్‌ను ఖ= మీటరింగ్ మరియు వినియోగదారుల మీటరింగ్ ద్వారా అకౌంటింగ్ చేయడం, అవసరమైన రెగ్యులేటరీ ఫైలింగ్స్ మరియు నిబంధనల అనుసరణ వంటి ముఖ్య కార్యకలాపాలు నిర్వహిస్తుంది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థలో సీఎండీగా పనిచేసిన అనుభవమున్న శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ గారిని ు+తూాణజూ చైర్మన్ ఙ మేనేజింగ్ డైరెక్టర్ గా ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. అలాగే రాష్ట్రంలోని దక్షిణ మరియు ఉత్తర తెలంగాణ పంపిణి సంస్థల్లో డైరెక్టర్లుగా పనిచేస్తున్న శ్రీ వి. తిరుపతి రెడ్డి, శ్రీ పి. కృష్ణ రెడ్డి, శ్రీ వి. మోహన్ రావు మరియు డా. ఎన్. నరసింహులు గార్లను సంస్థ పాలక మండలి సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ు+తూాణజూ నిర్వహణకు అవసరమైన అధికారులు మరియు సిబ్బందిని డెప్యూటేషన్, ప్రత్యక్ష నియామకాలు లేదా అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా సమకూర్చుకునేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం ద్వారా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహిస్తూ సేవల సామర్థ్యాన్ని పెంచడం, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.

# డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి తుమ్మల



**ఖమ్మం, మార్చి 11: ( సమయం న్యూస్ ):** వచ్చే డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపు కోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్ధిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు. త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి గారిని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధి దారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ప్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూలి గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల సెమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రసన్న..

● చెక్కు మరియు రూపాయలు అందించిన దాతలు

● కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**మద్దూరు మండలం, మార్చి,11(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం లోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిన్నారి ప్రసన్న కుటుంబానికి 10వ వార్డు కౌన్సిలర్ బంగారు గోవిందు,అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనిత అనిమిరెడ్డి తనవంతుగా ముప్పై వేల చెక్కు అందించారు.మరియు కొత్తపల్లి మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన,కావాలి కృష్ణయ్య రెండు వేల రూపాయలు చిన్నారి కుటుంబానికి అం దజేశారు.చిన్నారి కుటుంబానికి మొత్తంగా 62 వేల రూపాయలు దాతలు అందజేశారు.అందుకున్న చిన్నారి తకుటుంభం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామ మందిరం పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డికి ఆహ్వానించిన -ఆలయ కమిటీ

● ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా లక్ష రూపాయలను ప్రకటించిన ఎమ్మెల్యే



**తాండూరు, మున్సిపల్,(మం)మార్చి 11(సమయం న్యూస్) :** శ్రీ రామ మందిరం పునర్నిర్మాణాన ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా లక్ష రూపాయలను ప్రకటించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.. తాండూరు పట్టణంలోని ఇంద్ర నగర్ లో గల ఏకైక రామ మందిరం పునర్నిర్మాణంలో భాగంగా. ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు పున ప్రతిష్టపన కార్యక్రమం. అలాగే 27వ తేదీన శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కీ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందిస్తూ ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. అదేవిధంగా పునర్నిర్మాణంలో భాగంగా ఒక లక్ష రూపాయలను తనవంతు విరాళాన్ని ప్రకటించారు. ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన తో పాటు 27వ తేది శ్రీరామనవమి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతోందని. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రముఖులు వ్యాపారవేత్తలు ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరూ భారీ ఎత్తున పాల్గొని తమ వంతు సహాయ సహకారాలను అందించి శ్రీరామచంద్రుని ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు...

# కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో

● కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అవగాహన


● ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొడంగల్ ఎస్సై జీ వీ సత్యనారాయణ



**కొడంగల్ మున్సిపల్, మార్చి,11(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ అవేర్ నెస్ మరియు రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కొడంగల్ ఎస్సై సత్యనారాయణ హాజరై వివిధ వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల ముఖ్యంగా ఎ. పి. కె ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. అదేవిధంగా హెల్మెట్, సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అన్నారు. డ్రంకెన్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, డా.ఆర్. శ్రీనివాస్, డా. ఇ. సోమ్లా, డా. రమేష్ బాబు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నింటికి జనాభా ప్రామాణికం.

● స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి



**నారాయణపేట, మార్చి,11(సమయం న్యూస్) :** జనాభా అన్నింటికీ ప్రామాణికం అని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 2027 జనగణన పై ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని, ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కేటాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణన కోసం ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు. జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు. 2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనగణనకు గాను అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించాలని, చురుకైన వ్యక్తులను నియమించాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ...తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్ వైజర్లుగా నియమించాలని, ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమించాలని, మార్చి 31 నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని, అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఏన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ బి.లాజర్ మాట్లాడుతూ జన గణనలో సూపర్ వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు, చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు. జనగణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, 2011లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ విడత యాప్ లో ఎన్యుమరషన్ చేయడం జరుగుతుందని, సూపర్ వైజర్లు కూడా ఆన్ లైన్ లోనే వీటిని సరి చూసుకోవచ్చు అని, పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమోదు చేయవలసి ఉంటుందని, జనగణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ కాషవాహన్, డిఆర్డిఓ మొగులప్ప, డిఇఓ గోవిందరాజులు, డిపివో సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీపివో శ్రీదేవి, ఎస్ వో సుల్తాన్, విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సీఈవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలక దినోత్సవం, 10వ తరగతి విద్యార్థులకు వీడికోల్ల దినోత్సవం.

- నవీన ఆదర్శ హై స్కూల్ కొడంగల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి నరేష్ రాజ్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొడంగల్ ఎస్సై జీవి సత్యనారాయణ





**కొడంగల్ మున్సిపల్, మార్చి,11(సమయం న్యూస్ :** ఘనంగా స్వయం పరిపాలక దినోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థులకు వీడికొల్ల దినోత్సవం.. నిర్వహించిన నవీన ఆదర్శ హై స్కూల్ .. ఇట్టి కార్యక్రమానికి కొడంగల్ ఎస్సై ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.. అలాగే కరాటాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు.. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ సమావేశంలో పదవ తరగతి విద్యార్థి తల్లిదండ్రులకు. విద్యార్థులు తల్లిదండ్రుల పాదసేవ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. కొడంగల్ ఎస్సై ఫౌండర్. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తీసుకురావాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు.

## ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి

- మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మ గణేష్
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 11 (సమయం న్యూస్):** పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఇష్టపడి ప్రేమతో చదివి మంచి ఫలితాలు సాధించాలని గడ్డపోతారం మున్సిపల్ చైర్ పర్సన్ గద్దె సుష్మా గణేష్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు చెట్లపోతారం, వావిలాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వారు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాయడానికి అవసరమైన పరీక్ష సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన చైర్మన్ గద్దె సుష్మ గణేష్ విద్యార్థులు కష్టపడి చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకమైన దశ అని పేర్కొంటూ, ఈ దశలో సాధించిన ఫలితాలు భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేస్తాయని తెలిపారు. పరీక్షల పట్ల భయం లేదా ఒత్తిడికి లోను కాకుండా వాటిని ఒక పండగలా భావించి ధైర్యంగా రాయాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు పట్టుదలతో చదువుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరచేలా కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్య ద్వారా మాత్రమే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని, అందుకే విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ధేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు అనిల్, శ్యాంసుందర్, సుభాస్కర్, కాశీనాథ్, పుష్పలతతో పాటు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలకు శుచి శుభ్రమైన త్రాగునీరు అందించాలి

- ఎస్సీ కార్పొరేషన్ ఈడి అబ్దుల్ ఖలీల్



**మరికల్ మండలం, మార్చి,11(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం: ప్రజలకు శుచి శుభ్రమైన త్రాగునీరు అందించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ అన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మరికల్ మండల కేంద్రంలో నీటి ట్యాంకును అధికారి అబ్దుల్ ఖలీల్ వాటర్ ట్యాంక్ పైకి వెళ్లి శుభ్రం చేయించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందనీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో సర్పంచ్ గుప చెన్నయ్ ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల మార్చ్ 11 ( సమయం న్యూస్) :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కెజీ ఆర్ గార్డెన్లో ఏర్పా టుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య. ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్ష విరమణ చేసి వారికి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో అందరూ ఐక్యతతో సోదర భావంతో మెలగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కార్యక్రమం

- పర్సాపూర్ గ్రామ రైతు వేదికలో
- కొడంగల్ డివిజన్ ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ బీటీటీ వారి ఆధ్వర్యంలో
- బీఎఫ్ఏసీ మరియు ఆర్ పి ఎల్ ( రికగ్నేషన్ ఆఫ్ ప్రేయర్ లెర్నింగ్)
- నైపుణ్యత కొరకు,వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి టి.రాజరత్నం



**కొడంగల్ మండలం, మార్చి11(సమయం న్యూస్):** పర్సాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాధ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత న రైతు వేదికలో వ్యవసాయ శాఖ వికారాబాద్ జిల్లా కొడంగల్ డివిజన్ ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజ మాన్య సంస్థ బిటిటి వారి ఆధ్వర్యంలో దీక్షీూజ మరియు ఆర్ పి ఎల్( రికగ్నేషన్ ఆఫ్ ప్రేయర్ లెర్నింగ్ )నైపుణ్యత కొరకకు , వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి టి. రాజారత్నం వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పై దీక్షీూజ మెంబర్లకు మరియు ఆర్ పి ఎల్ శిక్షణ కార్యక్రమం లో రైతులకు సాంకేతిక పరమైన విషయాలు తెలియజేశారు.నేటి కార్యక్రమం లో వ్యవసాయ రంగంల్లో వస్తున్న కొత్త పద్ధతులు , వ్యవసాయ యాంత్రీకరణ లో నవీన మార్పులు మరియు నానో యూరియా డీఏపీ వంటి వాటిని ఉపయోగించుకోవసిన అవశ్యకత గురించి రైతులకు తెలియజేశారు.తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (౧=ఎఖ)నుండి విచ్చేసిన శాస్త్రవేత్త డా.టి. రాజేశ్వర్ రెడ్డి వరిలో కొత్త అధిక దిగుబడి ఇచ్చే వంగడాల గురించి , ఇతర పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం మరియు నూనె గింజల పంటల సాగుగురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే శంకర్ రాథోడ్ గారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ఉన్న సదు-పాయాలు మరియు రాయితీ పై రైతు సంఘాలకు డ్రోన్ లు అందుబాటులో ఉన్నాయని ,ఆత్మ సాంకేతిక యాజమాన్య సంస్థ కింద ఈ సంవత్సరం విడుదల చేయబడిన రైతుల శిక్షణ కార్యక్రమాలను ఎటిఖఎ మెంబర్ల తీర్మానం తో మండలాల వారిగా కేటాయించడం జరిగింది అని తెలియజేశారు. తరువాత రైతు క్షేత్రం లో పంటలపై పిచికారి చేయు డ్రోన్ పనితీరు విధానం గురించి రైతులకు ప్రత్యక్షంగా డెమో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కొడంగల్ డివిజన్లోని మండల వ్యవసాయ అధికారులు ఎన్ శ్రీలత, ఎన్ పోలప్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ స్టాఫ్ బిటిఎం ఎ బాలకృష్ణ,ఏటీఎం ఎ వినోద్ , నానో డీఏపీ కొరమడల్ ప్రతినిధులు ప్రసాద్, శ్రీకాంత్, మరియు నానో యూరియా ప్రతినిధులు అటఎశీ చంద్రం, ంజూఅని హుస్సేన్ , డ్రోన్ (జఎశీఎఅఎ ) ప్రతినిధులు హేమంత్ రాజు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా పారితోషికం లేదు

- ఆశా వర్కర్ల ఆవేదన.
- వేతనాలు వచ్చే వరకు విధులకు గైర్హాజరని నిర్ణయం.



**రాయపోల్, మార్చి 11:**రెండు నెలలుగా పారితోషికం అందకపోవడంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మహారాజ్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ తాము గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సేవల కోసం నిరంతరం పని చేస్తున్నప్పటికీ రెండు నెలలుగా పారితోషికం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నా మని తెలిపారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న సమయంలో వేతనాలు రాక కుటుంబాల నిర్వహణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్‌టీయూ అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ సమస్యపై చర్చించి, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల పారితోషికం విడుదలయ్యే వరకు విధులకు హాజరు కాకూడదని,ఎలాంటి రిపోర్టులు సమర్పించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తమ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.పారితోషికం ఆలస్యం కావడం వల్ల అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని,జీవనోపాధి సాగించడం కష్టంగా మారిందని వారు పేర్కొన్నారు.వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే యూనియన్ ఆధ్వర్యంలో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుజాత, నవిత, నాగమణి, యాదమ్మ, భాగ్యలక్ష్మి, రజిత, వనజ, సవిత, లక్ష్మి, రేణుక, జ్యోతి, సునీత, బాలమణి, మార్తా, భార్గవి, సుకన్య, గిరిజ, లత, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కొత్త ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలి

### సిపిఎం మండల అధ్యక్షులు పొట్టేల స్వామి.



**రాయపోల్, మార్చి 11:**గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం మండల అధ్యక్షులు పొట్టేల స్వామి డిమాండ్ చేశారు. బుధవారం రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్క పల్లి లో ఉపాధి హామి కూలీల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కూలీలకు జీవనోపాధిగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం దశలవారీగా తగ్గించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. కొత్త నిబంధనల కారణంగా కూలీలకు లభించే పనిదినాలు తగ్గే ప్రమాదం ఉందని,దీంతో గ్రామీణ పేదల జీవితం మరింత సంక్షోభంలో పడుతుందని పేర్కొన్నారు.ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా సంవత్సరానికి కనీసం 100 రోజుల పనికి హామీ ఉండగా, కొత్త చట్టం అమల్లోకి వస్తే పనిదినాల పరిమితి తగ్గే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఆధార్ ఆధారిత హాజరు, యాప్‌ల ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు అనేక ఇబ్బందులు కలిగిస్తాయని తెలిపారు.

గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం వల్ల చాలా మంది కూలీలు పనికి హాజరైన ప్పటికీ నమోదు కాకపోవడం, దాంతో వారికి కూలి రాకపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని స్వామి వివరించారు. దీనివల్ల పేద కూలీల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు.

అలాగే ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గ్రామీణ పేదల జీవన భద్రతను కాపాడాలంటే కొత్త నిబంధనలను ఉపసంహరించుకుని పాత విధానంలోనే పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధి హామీ పథకం గ్రామాల్లో నీటి సంరక్షణ, చెరువుల మరమ్మతులు, మట్టి పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ఈ పథకాన్ని బలహీనపరచే విధానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామీణ కూలీలుపాల్గొన్నారు.

# నీళ్లు లేక ఎండిపోతున్న పంటలు..రోడ్డెక్కిన అన్నదాతలు.



**రాయపోల్, మార్చి 11:**సాగునీరు లేక యాసంగి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రాయపోల్ మండలంలో రైతులు రోడ్డెక్కారు. బుధవారం మండలంలోని వీరనగర్ వద్ద లింగారెడ్డిపల్లి, అంకిరెడ్డిపల్లి, రాంసాగర్ గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపై కూర్చొని రాస్తారోకో చేపట్టారు. కొండపోచమ్మ సాగర్ నుంచి రామాయంపేట కాల్వ ద్వారా తమ చెరువులకు వెంటనే నీటిని వదలాలని డిమాండ్ చేశారు.రైతుల ఆందోళనతో దాదాపు రెండు గంటల పాటు రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... రామాయంపేట కాల్వ తమ గ్రామాల పక్కనే ఉన్నా చెరువులకు నీళ్లు వదలకపోవడం వల్ల చెరువుల కింద సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయలు ఖర్చు పెట్టి వరి నాట్లు వేసినా నీరు లేక పంటలు పాడవుతున్నాయని అన్నారు.కాల్వ ఉండి కూడా నీళ్లు రాకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.వెంటనే మూడు గ్రామాల చెరువులకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

విషయం తెలుసుకున్న రాయపోల్ ఎస్ఐ మానస సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.ఈ ఆందోళనలో లింగారెడ్డిపల్లి సర్పంచ్ స్వామి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ స్వామి తదితరులు, రైతులు పాల్గొన్నారు.



## మిచెల్‌కు క్షమాపణ చెప్పాల్సిన
# అవసరం లేదు!

### అర్ష్‌దీప్ సింగ్‌ను వెనకేసుకొచ్చిన గంభీర్..

**ఢిల్లీ:** అర్ష్‌దీప్ సింగ్ మరియు మిచెల్ మధ్య జరిగిన వాగ్వాదంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అర్ష్‌దీప్ సింగ్.. మిచెల్‌కు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని గంభీర్ స్పష్టం చేశారు. కాగా, ఈ ఘటన టీ20 వరల్డ్‌కప్ 2026 ఫైనల్ సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ సమయంలో మిచెల్ వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. ఆ తర్వాత క్రీజ్ బయటకు వచ్చిన మిచెల్‌ను రనౌట్ చేయడానికి అర్ష్‌దీప్ ప్రయత్నించాడు. అయితే బంతి స్టంప్స్‌ను తాకకుండా మిచెల్ తొడను తాకింది. దీంతో ఇద్దరి మధ్య మైదానంలో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మ్యాచ్ అనంతరం తాను విసిరిన త్రో ఉద్దేశపూర్వకంగా కాదని అర్ష్‌దీప్ సింగ్ స్పష్టం చేస్తూ మిచెల్‌కు క్షమాపణలు చెప్పాడు.

### గంభీర్ వ్యాఖ్యలు..

ఈ విషయంపై టీమిండియా హెడ్ కోడ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. దేశం కోసం ఆడేటప్పుడు ఆటగాళ్లు దూకుడుగా ఉండటం సహజమని అన్నారు. వరుసగా రెండు సిక్సర్లు కొట్టినప్పుడు బౌలర్ నుంచి ప్రతిస్పందన రావడం సాధారణమని చెప్పారు. క్షమాపణ చెప్పకపోయినా ఎలాంటి సమస్య ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగేవని, అయితే ఇప్పుడు సోషల్ మీడియా కారణంగా ప్రతి చిన్న విషయం కూడా పెద్దగా మారుతోందని గంభీర్ వ్యాఖ్యానించారు.

### ఐసీసీ జరిమానా

ఈ ఘటన తర్వాత ఇంటర్నేషనల్‌క్రికెట్‌కౌన్సిల్‌అర్ష్‌దీప్ సింగ్‌పై మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించింది. అదేవిధంగా ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. అయితే గత 24 నెలల్లో ఇది మొదటి తప్పు కావడంతో అతనిపై పెద్ద శిక్ష విధించలేదు.



# ఐపీఎల్2026 షెడ్యూల్ రిలీజ్

## మార్చి 28 నుంచి ప్రారంభం

- తొలి మ్యాచ్‌లోనే ఆర్సీబీ వర్సెస్ ఎస్ఆర్ హెచ్ హై వోల్టేజ్ పోరు
- హైదరాబాద్‌లో ఒక్క మ్యాచ్ మాత్రమే
- ముంబై, చెన్నై, గువహటి వేదికగా కీలక మ్యాచ్‌లు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సందడికి సమయం ఆసన్నమైంది. క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన ఈ మెగా టోర్నీకి సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బుధవారం కీలక ప్రకటన చేసింది. టోర్నీలో భాగంగా మొదటి దశ షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. మార్చి 28 నుంచి ప్రారంభం కానున్న ఈ సీజన్‌లో తొలి పోరులోనే అగ్రశ్రేణి జట్లు తలపడనుండటంతో అభిమానుల్లో అప్పుడే ఉత్కంఠ మొదలైంది. ఈ ఏడాది ఐపీఎల్ వేట బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. మార్చి 28న రాత్రి 7:30 గంటలకు జరిగే ప్రారంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) జట్లు తలపడనున్నాయి. గత సీజన్‌లో భారీ స్కోర్లతో సంచలనం సృష్టించిన సన్‌రైజర్స్, ఈసారి తొలి మ్యాచ్‌లోనే ఆర్సీబీతో డిఫెండింగ్ ఛాంపియన్ తో తలపడనుండటం గమనార్హం. కేవలం తొలి 20 మ్యాచ్‌లకు సంబంధించి మాత్రమే షెడ్యూల్‌ను ప్రకటించిన బీసీసీఐ, మిగిలిన దశల వివరాలను త్వరలోనే వెల్లడించనుంది.



TATA IPL 2026 SCHEDULE

| MATCH | DATE | DAY | TIME | VENUE |
|---|---|---|---|---|
| RCB vs SRH | 28-Mar-26 | Sat | Evening | Bengaluru |
| MI vs KKR | 29-Mar-26 | Sun | Evening | Mumbai |
| RR vs CSK | 30-Mar-26 | Mon | Evening | Guwahati |
| PBKS vs GT | 31-Mar-26 | Tue | Evening | Mullanpur |
| LSG vs DC | 1-Apr-26 | Wed | Evening | Lucknow |
| KKR vs SRH | 2-Apr-26 | Thu | Evening | Kolkata |
| CSK vs PBKS | 3-Apr-26 | Fri | Evening | Chennai |
| DC vs MI | 4-Apr-26 | Sat | Afternoon | Delhi |
| GT vs RR | 4-Apr-26 | Sat | Evening | Ahmedabad |
| SRH vs LSG | 5-Apr-26 | Sun | Afternoon | Hyderabad |
| RCB vs CSK | 5-Apr-26 | Sun | Evening | Bengaluru |
| KKR vs PBKS | 6-Apr-26 | Mon | Evening | Kolkata |
| RR vs MI | 7-Apr-26 | Tue | Evening | Guwahati |
| DC vs GT | 8-Apr-26 | Wed | Evening | Delhi |
| KKR vs LSG | 9-Apr-26 | Thu | Evening | Kolkata |
| RR vs RCB | 10-Apr-26 | Fri | Evening | Guwahati |
| PBKS vs SRH | 11-Apr-26 | Sat | Afternoon | Mullanpur |
| CSK vs DC | 11-Apr-26 | Sat | Evening | Chennai |
| LSG vs GT | 12-Apr-26 | Sun | Afternoon | Lucknow |
| MI vs RCB | 12-Apr-26 | Sun | Evening | Mumbai |

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉన్నప్పటికీ, తాజా షెడ్యూల్ భాగ్యనగర వాసులను కొంత నిరాశకు గురిచేసింది. విడుదలైన మొదటి దశ షెడ్యూల్ ప్రకారం, హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం (ఆర్జీఐఎస్) కేవలం ఒక్క మ్యాచ్‌కు మాత్రమే ఆతిథ్యం ఇవ్వనుంది. ఏప్రిల్ 5వ తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) మధ్య ఈ మ్యాచ్ జరగనుంది. హోమ్ గ్రౌండ్‌లో తమ జట్టు ఆటను చూడాలని ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది మింగుడుపడని విషయమే అయినప్పటికీ, రెండవ దశ షెడ్యూల్‌లో ఉప్పల్ స్టేడియానికి మరిన్ని మ్యాచ్‌లు కేటాయించే అవకాశం ఉంది.

షెడ్యూల్ ప్రకారం మార్చి 29న ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడతాయి. అలాగే మార్చి 30న గువాహటి వేదికగా రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఏప్రిల్ 5వ తేదీ క్రికెట్ ప్రియులకు డబుల్ ధమాకా అందనుంది. మధ్యాహ్నం హైదరాబాద్‌లో ఎస్ఆర్‌హెచ్ జం ఎల్ఎస్‌జీ మ్యాచ్ జరుగుతుండగా, అదే రోజు రాత్రి బెంగళూరులో ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) జట్ల మధ్య హై-వోల్టేజ్ పోరు జరగనుంది. మొత్తంగా ఏప్రిల్ 12వ తేదీ వరకు జరిగే ఈ మొదటి దశలో అన్ని ప్రధాన జట్లు తమ బలాబలాలను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్నాయి.

# దూబే సాహసం

### మాస్క్ ధరించి.. థర్డ్ ఏసీలో సామాన్యుడిలా ప్రయాణం!



**ఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్‌ను ముచ్చటగా మూడోసారి ముద్దాడి చరిత్ర సృష్టించిన వేళ, టీమ్ ఇండియా స్టార్ ఆల్ రౌండర్ శివమ్ దూబేకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆఖరి ఓవర్లో 24 పరుగులు పిండుకుని, భారత్‌ను విజేతగా నిలిపిన శివమ్ దూబే.. అహ్మదాబాద్ నుంచి ముంబైకి రైలులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రపంచకప్ గెలిచిన ఉత్సాహంలో దేశమంతా సంబరాలు చేసుకుంటుండగా, ఈ 'వరల్డ్ కప్ హీరో' మాత్రం తన కుటుంబాన్ని చేరుకోవడానికి పడ్డ తపన ఇప్పుడు చర్చనీయాంశమైంది.

### విమానంలో టిక్కెట్లు లేక.. రైలు ప్రయాణం

మ్యాచ్ ముగిసిన తర్వాత తన నాలుగేళ్ల కుమారుడు అయాన్, రెండేళ్ల కుమార్తె మహవిష్‌లను చూడటానికి దూబే ముంబై వెళ్లేందుకు విమాన టిక్కెట్లు ప్రయత్నించగా సీట్లు దొరకలేదు. రోడ్డు మార్గంలో వెళ్లడం కంటే రైలు ప్రయాణం వేగంగా ఉంటుందని భావించి, తన భార్య అంజుమ్‌తో కలిసి సయాజీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించాలని నిర్ణయించుకున్నారు.

### గుర్తుపట్టకుండా జాగ్రత్తలు:

ప్రపంచకప్ గెలిచిన స్టార్‌ను రైలులో చూస్తే జనం ఎగబడతారని తెలుసు. అందుకే దూబే ఒక పక్కా ప్లాన్ వేశారు. ముఖానికి మాస్క్, తలపై టోపీ, ఫుల్ హ్యాండ్స్ టీ-షర్ట్ ధరించి గుర్తుపట్టకుండా జాగ్రత్త పడ్డారు. స్టేషన్‌లో రద్దీని తట్టుకోవడానికి, రైలు బయలుదేరడానికి సరిగ్గా ఐదు నిమిషాల ముందు కారు దిగి వేగంగా లోపలికి వెళ్లారు. ఆయనకు థర్డ్ ఏసీలో అప్పర్ బెర్త్ దొరికింది. ప్రయాణమంతా ఎవరికీ కనిపించకుండా అక్కడే ఉండిపోయారు. ప్రయాణంలో టికెట్ చెకర్ వచ్చినప్పుడు ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. టికెట్‌పై పేరు చూసి.. "శివమ్ దూబేనా? అంటే ఆ క్రికెటరా?" అని టిటిఈ ఆశ్చర్యంగా అడిగారు. వెంటనే దూబే భార్య అంజుమ్ సమయస్ఫూర్తితో స్పందిస్తూ.. "కాదు కాదు.. ఆయన ఇక్కడికి ఎందుకు వస్తారు?" అని బదులిచ్చి విషయాన్ని దాటవేశారు. అలా ఆ స్టార్ క్రికెటర్ తన గుర్తింపు బయటపడకుండా సురక్షితంగా ముంబై చేరుకున్నారు. "నా స్నేహితులు, కుటుంబ సభ్యులు అంతా ఆందోళన చెందారు. కానీ నా పిల్లలను చూడాలనే ఆత్రుతతో ఈ రిస్క్ తీసుకున్నాను. థర్డ్ ఏసీలో ప్రయాణం ఒక కొత్త అనుభూతిని ఇచ్చింది" అని శివమ్ దూబే తన ప్రయాణం గురించి పంచుకున్నారు.

# పాకిస్తాన్ 114కే పరిమితం



### తొలి వన్డేలో ఆతిథ్య జట్టు చేతిలో ఓటమి

### 8 వికెట్ల తేడాతో ఓడించిన బంగ్లాదేశ్


**మీర్‌పూర్:** మీర్‌పూర్‌లోని షేర్-ఎ-బంగ్లా స్టేడియంలో జరిగిన సిరీస్‌లోని మొదటి వన్డేలో బంగ్లాదేశ్ 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు షాహీన్ షా అఫ్రిది జట్టును ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు పాకిస్తాన్ మంచి ఆరంభం ఇవ్వడానికి ప్రయత్నించింది, కానీ మొదటి వికెట్ 41 పరుగుల వద్ద సాహిబ్జాదా ఫర్హాన్ (27) రూపంలో పడిపోయింది. జట్టు కోలుకోకముందే, షమిల్ హుస్సేన్ కూడా 4 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. దీని తర్వాత, బంగ్లాదేశ్ బౌలర్లు విధ్వంసం సృష్టించడం ప్రారంభించారు. పర్యాటక జట్టు వికెట్లు క్రమం తప్పకుండా పడిపోయాయి. మువాజ్ సదాకత్ 18, మహ్మద్ రిజ్వాన్ 10, సల్మాన్ అలీ ఆఘా 5, హుస్సేన్ తలాత్ 4, అబ్దుల్ సమద్ 0, ఫహీమ్ అష్రఫ్ 37, షహీన్ అఫ్రిది 4, మహ్మద్ వసీం 0, అబ్రార్ అహ్మద్ 0 పరుగులు చేశారు. అందువలన, మొత్తం జట్టు 30.4 ఓవర్లలో 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. బంగ్లాదేశ్ బౌలర్ నహిద్ రాణా పాకిస్తాన్‌ను వణికించాడు. 7 ఓవర్లలో 3.42 ఎకానమీ రేటుతో 24 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. మెహదీ హసన్ మీర్జా షహీన్ షా అఫ్రిది జట్టులోని ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేయడం ద్వారా మిగిలిన పనిని పూర్తి చేశాడు. తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్ తలా ఒక వికెట్ తీశారు. 115 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ పెద్దగా ఇబ్బంది పడలేదు. ఓపెనర్ సైఫ్ హసన్ కేవలం 4 పరుగులకే ఔటైనా, తంజిద్ హసన్ 42 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 67 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. నజ్ముల్ హసన్ శాంటో 27 పరుగులు సాధించాడు. 15.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి టార్గెట్ పూర్తి చేశారు.

## టీ20 ర్యాంకింగ్స్‌లోనూ
# భారత్ డామినేషన్..

### అభిషేక్, ఇషాన్ కిషన్ అరాచకం!

భారత్ టీ20 వరల్డ్ కప్‌లో ఘన విజయం సాధించి మూడోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. మూడోసారి ఐసీసీ టీ20 వరల్డ్ కప్పును కైవసం చేసుకున్న ఏకైక టీమ్‌గా భారత జట్టు నిలిచింది. అంతేకాదు.. ఐసీసీ తాజాగా రిలీజ్ చేసిన అంతర్జాతీయ టీ20 ర్యాంకుల్లోనూ టీమిండియా ప్లేయర్లు చోటు సాధించారు. ఈ మెగా టోర్నీలో మన ఆటగాళ్ల వీరోచిత ప్రదర్శన తాజాగా విడుదలైన టీ20 ర్యాంకింగ్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. బ్యాటింగ్ విభాగంలో టాప్-2 స్థానాలను టీమిండియానే కైవసం చేసుకుంది. ఈ సీజన్‌లో తన ఫామ్‌పై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న అభిషేక్ టాప్ 1 స్థానంలోనే కొనసాగుతున్నాడు. ఈ టోర్నీలో 317 పరుగులతో చెలరేగిన ఇషాన్ కిషన్ రెండు స్థానాలు ఎగబాకి సెకండ్ స్థానంలోకి చేరాడు. వీరిద్దరి మధ్య కేవలం నాలుగు రేటింగ్ పాయింట్ల తేడా మాత్రమే ఉంది. ఇక ఈ సీజన్‌లో ఎంతో ప్రతిభ కనబరిచిన సంజు శామ్సన్ 22వ ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. శివమ్ దూబే 27వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.


# ది ప్యారడైజ్ ఆయా షేర్ సాంగ్ పాపులర్





## మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.



# ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో

### కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్

ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకురుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఏకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఉండటం గమనార్హం. గతంలోనే హోంబలే సంస్థ ప్రభాస్‌తో మూడు సినిమాల భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'సలార్ 2' కాకుండా, మిగిలిన రెండు చిత్రాల్లో ఒకటి దిన్‌జిత్ దర్శకత్వంలో ఉండే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. విలక్షణమైన థ్రిల్లర్లను తెరకెక్కించడంలో దిన్‌జిత్ సిద్ధహస్తుడు కావడంతో, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఒక సరికొత్త తరహా కథను ఆయన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ', 'స్పిరిట్' మరియు 'కల్కి 2' వంటి భారీ ప్రాజెక్టులతో ఎంతో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబో ఎప్పడు సెట్స్ పైకి వెళ్తుందనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ ఇద్దరి కలయికతో ఒక డిఫరెంట్ సినిమాను చూడవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు.





# జునైద్ ఖాన్‌తో సాయిపల్లవి జోడీ

### ఏక్ దిన్ ట్రైలర్ విడుదల

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్, సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందంవిడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.





# పొరపాటు కామెంట్స్

### మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స్ వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి- మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.

# త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం

### నటి ఖుష్బూ కామెంట్



తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకొచ్చింది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**